ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల్లో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా మండలాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీలు నిర్వహించారు. పలు చోట్ల మానవహారాలు, అవగాహన ర్యాలీలు చేపట్టారు. పాఠశాలల్లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం అని, ప్రభుత్వానికి, పాలకులకు దిశ దశ చూపేది సామాన్యుడి చేతిలో ఓటు మాత్రమే అని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వం ఏర్పాటుకు ఓటు గీటురాయి అని పేర్కొన్నారు.

– నమస్తే నెట్‌వర్క్

పెనుబల్లి : వీఎం.బంజర రింగ్ సెంటర్‌లో విద్యార్థుల మానవహారం

కూసుమంచిలోని ఓ పాఠశాలలో మాక్ పోలింగ్

బోనకల్లు: ర్యాలీలో అధికారులు, విద్యార్థులు

వైరా టౌన్ : అవగాహన ర్యాలీ

తిరుమలాయపాలెం: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న తహసీల్దార్ రాంప్రసాద్

ముదిగొండ: ర్యాలీలో అధికారులు, విద్యార్థులు

సత్తుపల్లి టౌన్‌లో...

ఖమ్మం రూరల్: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పాలేరు నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజేశ్వరి

మధిర: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో గణేశ్

కల్లూరు : ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

వేంసూరు: పంచాయతీ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు

టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా మహేందర్‌రెడ్డి ఎంపికపై హర్షం

కూసుమంచి, జనవరి 25: టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా మాజీ డీజీపీని ముదిరెడ్డి మహేందర్‌రెడ్డిని నియమిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్వగ్రామం ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలం కిష్టాపురం గ్రామం. ఆయన ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఎంపికతో గ్రామంలోని మహేందర్‌రెడ్డి సోదరుడు వెంకటరెడ్డి ఇంటికి గ్రామస్తులు వచ్చి వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. మహేందర్‌రెడ్డి 3 అక్టోబర్ 1962న కిష్టాపురంలో జన్మించారు. తల్లిదండ్రులు అచ్చమ్మ, నారాయణరెడ్డి. వారిది సాధారణ వ్యవసాయ కుటుంబం. మహేందర్‌రెడ్డి పాఠశాల విద్య కూసుమంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాగింది. ఇంటర్మీడియట్ నల్లగొండ సర్వేల్ జూనియర్ కళాశాలలో పూర్తి చేశారు. బీ టెక్ వరంగల్ ఎన్ఐటీ, ఢిల్లీ ఎన్ఐటీలో చదువుతూ 1986లో ఐపీఎస్‌గా ఎంపికయ్యారు. తొలి పోస్టింగ్ కరీంనగర్ జిల్లాలో ఏసీపీగా పని చేశారు తర్వాత ఆయనకు వివాహమైంది. ఆయన సతీమణి అనిత. వీరికి కుమారుడు నితీశ్‌రెడ్డి, కుమార్తె శ్రుతి. కరీంనగర్‌తో తర్వాత మహేందర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో ఏసీపీ స్థాయిలో సేవలు అందించారు. తర్వాత నిజామాబాద్, కర్నూల్ ఎస్పీగా పని చేశారు. 1995లో హైదరాబాద్ తూర్పు జోన్ డీసీపీగా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం పోలీస్ అకాడమీలో ఫ్యాకల్టీగా, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా, గ్రే హౌండ్స్ ఐజీగా విశిష్ట సేవలు అందించారు. 2018లో డీజీపీగా నియమితులయ్యారు. ఐదేళ్ల పాటు పోలీస్ బాస్‌గా సమర్థ సేవలు అందించారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సిస్టమ్ ఏర్పాటుకు ఆయన అవిరళ కృషి చేశారు. 2022 వరకు డీజీపీగా సేవలందించి ఉద్యోగ విరమణ చేశారు. తాజాగా టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా నియమితులయ్యారు.

జిల్లా జైలు సూపరింటెండెంట్ శ్రీధర్‌కు అరుదైన గౌరవం

ఖమ్మం రూరల్, జనవరి 25: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రెసిడెంట్ మెడల్‌కు జిల్లా జైలు సూపరింటెండెంట్ ఎ.శ్రీధర్ ఎంపికయ్యారు. జైలు పరిధిలో ఆయన అందిస్తున్న సేవలకు గాను ఆయనకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా ఆయనకు జైలు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

'సమగ్ర శిక్ష' ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిశీలిస్తాం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

బోనకల్లు, జనవరి 25: విద్యాశాఖ పరిధిలోని 'సమగ్ర శిక్ష' ఉద్యోగుల న్యాయమైన ప్రతి డిమాండ్‌ను పరిశీలిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో గురువారం సమగ్ర శిక్ష ఉద్యోగులు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్‌పాషా ఆధ్వర్యంలో నాయకులు డిప్యూటీ సీఎంను కలిసి తమ సమస్యలను విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో నాయకులు దుందిగల యాదగిరి, చందర్‌లాల్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం : ఏసీపీ

సత్తుపల్లి టౌన్, జనవరి 25 : ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసానికి ఆరోగ్యానికి కరాటే ఎంతగానో దోహదపడుతుందని ఏసీపీ రామానుజం అన్నారు. నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన టోర్నమెంట్‌లో విశ్వశాంతి విద్యాలయానికి చెందిన ఉదయ్‌కుమార్(8వ తరగతి), 5వ తరగతి విద్యార్థులు కిరణ్‌కుమార్, మన్విత్‌లు వివిధ విభాగాల్లో మెడల్స్ సాధించారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయిలో ఉదయ్ కుమార్ ప్రతిభ చూపడంపట్ల ఏసీపీ రామానుజం గురువారం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు, ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

జాతీయస్థాయి అబాకస్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి టౌన్, జనవరి 25 : జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఏవీఏఎస్ ఆధ్వర్యంలో గత నెల నిర్వహించిన అబాకస్ జాతీయ స్థాయి చాంపియన్‌షిప్ పరీక్షలో దివ్యాస్ అకాడమీకి చెందిన అబాకస్ విద్యార్థులు బిందు, ఉద్విత ప్రీతి, అద్విక్ ఏంజెల్ నైమీషా ప్రథమస్థానం పొంది ఛాంపియన్‌గా నిలిచారు. వీరిని అకాడమీ వ్యవస్థాపకురాలు దివ్య గురువారం సన్మానించారు. కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ కృష్ణప్రసాద్, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బొడ్డు శివకు ఎంపీ నామా అభినందన

సత్తుపల్లి, జనవరి 25 : ఇటీవల జరిగిన అంసెబ్లీ ఎన్నికల్లో బుగ్గపాడు గ్రామ బీఆర్ఎస్ నాయకుడు బొడ్డు శివబాబు నాయకత్వంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు అత్యధిక ఓట్లు రావడానికి కృషి చేశాడు. గురువారం ఎంపీ నామా నాగేశ్వరరావు శివబాబును గురువారం బుగ్గపాడులోని ఆయన స్వగృహానికి వెళ్లి అభినందించారు. ఆయన వెంట అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, నాయకులు యాగంటి శ్రీనివాసరావు, కూసంపూడి మహేశ్, రామారావు, దొడ్డా శంకర్‌రావు, వల్లభనేని పవన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు నామా పరామర్శ : బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, తుంబూరు గ్రామాల్లో ఎంపీ నామా నాగేశ్వరరావు గురువారం పర్యటించి మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు.

మా ప్రాణాలు కాపాడండి సింగరేణి అధికారులకు కిష్టారం గ్రామస్తుల వినతి

సత్తుపల్లి రూరల్, జనవరి 25 : కిష్టారంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి అతి సమీపంలో నిర్మించిన సైలో బంకర్ (ట్రైన్ లోడింగ్ పాయింట్) నుంచి వెలువడే దుమారం కాలుష్యంతో ప్రజల ప్రాణాలు తీస్తుందంటూ గ్రామస్తులు లోడింగ్ పాయింట్ వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరసనకారులు, పోలీసులకు మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కార్యక్రమంలో నాగరత్నం, రజని, సుశీల, రాజు, నాగమణి, సందీప్, కొత్తా లక్ష్మి, శ్రీను, నాగరాజు, రమేశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పగడాల నాగరాజు అరెస్టు

మామిళ్లగూడెం, జనవరి 25: బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజును టూటౌన్ పోలీసులు గురువారం రాత్రి అరెస్టు చేశారు. సీఐ కుమారస్వామి కథనం ప్రకారం.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవో 59 కింద ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి నామమాత్రపు రుసుముతో రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియలో ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను పగడాల నాగరాజు తప్పుదోవ పట్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అయితే పగడాల నాగరాజు సతీమణి కేఎంసీలో కార్పొరేటర్‌గా ఉండడంతో రాజకీయ ప్రోద్బలంతో ప్రభుత్వ ఆస్తులను ఉద్దేశ పూర్వకంగానే ఆయన అన్యాక్రాంతం చేశాడు. ఇదే విషయంపై జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కొండపల్లి శ్రీరాం విచారణ చేసి నివేదిక రూపొందించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన ఖమ్మం టూటౌన్ పోలీసులు.. నాగరాజు, శ్రీవిద్య దంపతులపై చట్టపరమైన విచారణ చేసి వారిపై కేసు నమోదు చేశారు. అయితే, వీరు హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిలు తీసుకున్నారు. అయితే ఈ క్రమంలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించి ఉద్దేశ పూర్వకంగా పోలీసు యంత్రాంగాన్ని అడ్డుకోవడంతో టూటౌన్ పోలీసులు నాగరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, నాగరాజు అరెస్టును బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఖండించారు. దీనిని అక్రమ అరెస్టుగా అభివర్ణించారు.

టాలెంట్ టెస్ట్‌లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 25: నగరంలోని గీతాంజలి పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆలిండియా మైఛాంప్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు తెలిపారు. 129 మంది విద్యార్థులు హాజరుకాగా 31మంది విద్యార్థులు లెవల్–2కు అర్హత సాధించారన్నారు. ఎన్ భవ్య రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ సాధించిందన్నారు. విద్యార్థులను డైరక్టర్స్ టీ పద్మ, టీ అరుణ్‌ల అభినందించారు.

*నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒటు హక్కు ప్రాధాన్యతపై గురువారం అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యప్రగతికి పునాదికి ఓటే కీలకమైనదన్నారు. కార్యక్రమంలో బి వెంకటేశ్వరరెడ్డి, ధనమూర్తి, నరసింహారావు, వేణుమాధవ్, రవీంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

* పర్సనాలిటీ డెవలప్‌మెంట్ అంశంపై రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ ఛీఫ్ ఇంజనీర్ డాక్టర్ కమలాకర్ హాజరై ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ విద్యార్థులను మోటివేట్ చేశారు. కార్యక్రమంలో జీవన్‌కుమార్, రమాసత్యవతి, వి సాంబశివ రావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కంప్యూటర్ కోర్సులపై యాప్ ద్వారా శిక్షణ

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 25 : యువతలో నైపుణ్యత పెంపొందించేందుకు కంప్యూటర్ కోర్సులను యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు లేబర్ ఆఫీసర్ శాస్త్రీ, ప్రకాశ్‌లు తెలిపారు. నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన వర్క్‌షాపులో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రోడాక్టివిటీ కౌన్సిల్, తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రాజేంద్ర, మండవ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌ఫెయిర్ రాష్ట్రస్థాయికి ఎంపికైన వారికి బహుమతులు అందజేత

ఖమ్మం ఎడ్యుకేషన్,జనవరి 25: జిల్లా స్థాయి సైన్స్‌ఫెయిర్‌లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారికి డీఈవో సోమశేఖరశర్మ మెమోంటోలు అందజేశారు. గురువారం నగరంలోని సైన్స్ మ్యూజియంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, రాజశేఖర్, సైన్స్ అధికారి జగదీశ్, శ్రీనివాస్, ఇ.వెంకటేశ్వర్లు, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

ఖమ్మాన్ని మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి: కలెక్టర్

మామిళ్లగూడెం, జనవరి 25: జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సీపీ సునీల్‌దత్‌తో కలిసి అధికారులు, విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లతో కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఖమ్మాన్ని మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లాలో మైనర్ విద్యార్థులు గంజాయి బారిన పడకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలకు దగ్గర ఉన్న కిరాణా దుకాణాలు, పాన్‌షాపులపై నిఘా పెట్టాలని అన్నారు. అక్కడ సిగరెట్, పొగాకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్న పిల్లలను దోషులుగా

మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

కాకుండా బాధితులుగా పరిగణించి వారికి అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. సీపీ సునీల్‌దత్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల రవాణాపై పటిష్ట నిఘా పెట్టాలన్నారు. కళాశాలల్లో కౌన్సిలర్లను నియమించాలని, యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థినీ పరిశీలించాలని సూచించారు. విద్యార్థి ప్రవర్తనలో మార్పు గమనిస్తే ఆ విషయాన్ని వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు నాగేందర్‌రెడ్డి, రవిబాబు, డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ ట్రోఫీని ప్రారంభించిన డాక్టర్ కూరపాటి ప్రదీప్

ఖమ్మం సిటీ, జనవరి 25: ఖమ్మం పటేల్ స్టేడియంలో రాజీవ్ ట్రోఫీ క్రికెట్ పోటీలను ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ కూరపాటి ప్రదీప్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మంలో అనేక సంవత్సరాల నుంచి రాజీవ్ ట్రోఫీ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారని అన్నారు. క్రీడా స్ఫూర్తితో పోటీపడి చక్కటి విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ట్రోఫీ బాధ్యులు నరాల నరేశ్, సూర్యం రంగనాథ్, మహ్మద్ మతీన్, వేణు, వెంకటప్రసాద్, రవి, శివ, సలీం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఇబ్బందులు ఉండొద్దు: మేయర్

ఖమ్మం, జనవరి 25: ఖమ్మం నగరంలో ఈ వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి సమీపిస్తున్నందున తాగునీటి సరఫరా ఏర్పాట్లపై ముందస్తు చర్యల్లో భాగంగా దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్‌ను గురువారం ఆమె పరిశీలించారు. మున్నేరు నీటి నిల్వలు తగ్గుతున్నందున మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు వెంటనే స్పందించి ఇరిగేషన్ అధికారులను సంప్రదించి నీటి నిల్వలు పెంచుకోవాలని సూచించారు. వేసవిలోనూ పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా చేయాలని ఆదేశించారు. మున్నేరు చప్టా మరమ్మతుల పనులు ఉంటే వెంటనే చేయాలని సూచించారు. ఇంజినీర్లు కృష్ణలాల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్‌ను పరిశీలిస్తున్న మేయర్ నీరజ

నేడు 'ఖుషీఖుషీగా' కామెడీ సందడి

ఖమ్మం, జనవరి 25: 'నవ్వుతూ జీవించు.. నవ్విస్తూ బతికించు..' అనే నినాదంతో ఖమ్మానికి చెందిన మొగిలి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో 'ఖుషీఖుషీగా' అనే కామెడీ షోను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఖమ్మంలో గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ప్రముఖ టీవీ, సినీ నటులతో ఈ కామెడీ సందడిని ప్రారంభించనున్నట్లు చెప్పారు. జబర్దస్త్ ఫేమ్ రాజమౌళి, మిమిక్రీ కళాకారుడు గుంటూరు శివ, సినీ డబ్బింగ్ ఆర్టిస్ట్

మాట్లాడుతున్న మొగిలి

శంకర్, స్టాండ్ ఆఫ్ కమెడియన్స్ సుధీర్, మొగిలి గుణకర్ తదితరులు కామెడీతో సందడి చేయనున్నట్లు వివరించారు. నిర్వాహకులు, మొగిలి, ముత్తమాల ప్రసాద్, నాగసాయి పాల్గొన్నారు.

ఖమ్మం ఏఎంసీ సెక్రటరీగా ప్రవీణ్‌కుమార్

ఖమ్మం వ్యవసాయం, జనవరి 25: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఇన్‌చార్జి సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న రుద్రాక్ష మల్లేశం తన పూర్వ స్థానమైన హుజూరాబాద్ మార్కెట్‌కు కొద్ది రోజుల క్రితం బదిలీపై వెళ్లిన విషయం విదితమే. దీంతో ఖమ్మం ఏఎంసీ నూతన సెక్రటరీగా పీ.ప్రవీణ్‌కుమార్‌ను నియమిస్తూ వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్‌రావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రవీణ్‌కుమార్ ప్రస్తుతం పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ సెక్రటరీగా పని చేస్తున్నారు. అయితే ప్రవీణ్‌కుమార్ మూడేళ్ల క్రితం కూడా ఖమ్మం ఏఎంసీ సెక్రటరీగా ఏడు నెలలపాటు పనిచేశారు.

ఏఆర్ కానిస్టేబుళ్లకు సీపీ అభినందన

కానిస్టేబుల్స్‌ను అభినందిస్తున్న సీపీ

మామిళ్లగూడెం, జనవరి 25: జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో బంగారు పతకాలు సాధించిన ఏఆర్ కానిస్టేబుళ్లను సీపీ సునీల్‌దత్ గురువారం అభినందించారు. ఈ నెల 21న ముంబయిలో జరిగిన 42.195 కిలోమీటర్ల టాటా ముంబై మారథాన్ రన్‌లో ఖమ్మానికి చెందిన ఏఆర్ కానిస్టేబుళ్లు పిల్లి రాజు, ఆర్.గోపి, సీహెచ్.శ్రీనివాస్, ఎస్‌కే.రఫీ, కే.సురేష్‌కుమార్‌లు విజేతలుగా నిలిచి బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా గురువారం వారిని సీపీ సునీల్‌దత్ తన కార్యాలయంలో అభినందించారు. ఏడీసీపీ కుమారస్వామి, ఏసీపీ సుశీల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కొత్తగూడెం బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బొక్క లింగయ్య వయస్సు** : 34సం॥లు, తండ్రి : నాగయ్య, **నివాసం** : ఇ.నెం. 3-5-174, పంపింగ్‌వెల్ రోడ్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంత రములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

ఖమ్మం జిల్లా అశ్వారెనస్సులు రిజిష్టారు మరియు ఖమ్మం సబ్ రిజిస్ట్రారు వారి అధికారి పరిధిలో, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సర్వే నెం. 113/AA & 114/AA, ప్లాట్ నెం. 43, **డాక్యుమెంట్ నెంబర్ : 12139/2016**, గా గల స్థల విస్తీర్ణము : 173.00 చ॥గ॥, గల స్థిరాస్తికి హద్దులు : **ఉత్తరం** :ప్లాట్ నెం. 43 పార్ట్, **తూర్పు** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణము** : ప్లాట్ నెం.42, **పడమర** : ప్లాట్ నెం. 48.

దండా సుధాకర్‌రావు
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9399311809

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **యాసా బాలకృష్ణ, వయస్సు** : 36 సం॥లు, తండ్రి : **యాసా నాగేశ్వరరావు, నివాసం** : ఇ.నెం. 5-51, తనికెళ్ల గ్రామం, కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంత రములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిష్టారు, జిల్లా పరిషత్ ఖమ్మం, వైరా సబ్ రిజిష్టార్ వారి ఆఫీసు పరిధిలోని కొణిజర్ల మండలం, తనికెళ్ల గ్రామ పంచాయితీ, తనికెళ్ల గ్రామములో గల విస్తీర్ణం : 164.45 చ॥గ॥లకు సమానమగు 137.49 చ॥మీ॥, అట్టి స్థలములో ఇ.నెం. 6-78/1Tగా గల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. బిల్డింగ నిర్మాణ వైశాల్యము 325 చ॥అ॥, ఎ.సి.సి. నిర్మాణ వైశాల్యము : 250 చ॥అ॥ మరియు లెట్రిన్ & బాత్‌రూమ్ ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము 45.00 చ॥అ॥, గృహమునకు గల విద్యుత్ సర్వీసు మీటరు, సకల విద్యుత్ వగైరా ఫిట్టింగులతో గల గృహము యొక్క వార్షిక అద్దె రూ. 12,000/-లు, వయస్సు : 10 సం॥లు, **డాక్యుమెంట్ నెంబర్ : 3113/2023** గల అట్టి గృహసహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : దాసరి వెంకటేశ్వర్లు గారి స్థలము, **ఉత్తరం** : యాసా వెంకయ్య గారి ఇల్లు 5-50, **దక్షిణము** : గ్రామ పంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రేగళ్ల రమేష్** S/o: **రేగళ్ల కృష్ణ, వయస్సు** : 37సం॥లు, **వృత్తి** : వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. 10-43, నూతనకల్ గ్రామం, తల్లాడ మండలం ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిస్